విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 24,ఏప్రిల్ 2023

ఓబయ్య సేవలు మరువరానివి

విశాలాంధ్ర - నందికొట్కూర్ : కార్మిక నాయకుడు ఓబయ్య సేవలు ఎన్నటికీ మరువరానివే అని ఏఐటీయుసి జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురామమూర్తి అన్నారు. ఆదివారం నందికొట్కూరు పట్టణంలోని స్థానిక ఆర్టీసీ డిపో నందు కార్మికులు ఆయన సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కార్మికులు నివాళులర్పించారు. అనంతరం రఘురామమూర్తి మాట్లాడుతూ ఓబయ్య కండక్టర్ గ 1975 సంవత్సరంలో అపాయింట్ కావడం జరిగిందని అయితే 1986వ సంవత్సరంలో నందికొట్కూరు ఆర్టీసీ డిపో ప్రారంభమైనప్పటి నుంచి ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి కార్మికుల సమస్యలు పరిష్కరించి కార్మికుల మన్నలు పొంది మంచి పేరు తెచ్చుకోవడం జరిగింది అన్నారు. వివిధ హోదాలలో పనిచేసి 2012 సంవత్సరంలో రిటైర్డ్ అయి కాకినాడలో హార్ట్ ఎటాక్ తో చనిపోవడం జరిగిందన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా నందికొట్కూరులో సంతాప సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పలువురు కార్మికులు ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సాయిబాబా, వై డి ఆర్ స్వామి, రహమాన్, రాజు, ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

ఎవరైతే మాకేంటి...తోలేది తోలేదే !

విశాలాంధ్ర - రుద్రవరం : ఆదివారం వస్తే సరి అక్రమ మట్టి తవ్వకాలను అడ్డు అదుపు లేకుండా ఎవరైతే మాకేంటి తోలేది తోలేదే అంటూ రాజకీయ బలం ధన బలం ఉన్న నాయకులు ఇష్టానుసారంగా అక్రమ మట్టి తవ్వకాలను జరుపుతున్నారు. మండలంలోని ఆలమూరు ,పేరూరు, శ్రీరంగాపురం ,కొండ మాయ పల్లి గ్రామాల సమీపంలో మూడు పువ్వులు ఆరుకాయలు అన్నట్లుగా మూడు జెసిబి లు ఆరు ట్రాక్టర్లను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసి ట్రాక్టర్ ట్రిప్పు మట్టిని ఎనిమిది వందల రూపాయల నుంచి వెయ్యి రూపాయల దాకా అమ్ముకుంటూ డబ్బును సంపాదించుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్న ఏ అధికారి గాని అక్రమ మట్టి తవ్వకాలను ఆపింది లేదంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాలకు చెందిన గ్రామస్తులు కోరుతున్నారు.

వామపక్షల భహిరంగ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఆత్మకూర్ టౌన్: కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక, నిరంకుశ విధానాలపై సిపిఐ-సిపిఎం ప్రజాభేరి కార్యక్రమం ముగింపు సందర్భంగా ఏప్రిల్ 25 మంగళవారం సాయంత్రం 4 గంటలకు ఆత్మకూరు పట్టణం లోని గౌడ్ సెంటర్ లో బహిరంగ సభ జరుగుతుందని సిపిఐ పార్టీ తాలూకా కార్యదర్శి కే శ్రీనివాసులు, సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, మండల కార్యదర్శి నరసింహా నాయక్ లు తెలిపారు. ఈ సభలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి , సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి రంగనాయుడు , సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఏసు రత్నం, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఏ రాజశేఖర్ పాల్గొంటారు. కావున పట్టణ ప్రజలు, మేధావులు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు,ప్రతి ఒక్కరు ఈ బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా సిపిఐ, సిపిఎం, పార్టీలుగా కోరుతున్నాం. ఈ సమావేశంలో సీపీఐ సిపిఎం పార్టీ నాయకులు మా భాష సి.వెంకటేశ్వర్లు డి.రాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవలు

విశాలాంధ్ర - నంద్యాల : ఆయుష్ యోగా సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో భగవాన్ సత్యసాయిబాబా ఆరాధన దినోత్సవం పురస్కరించుకుని ఈనెల 24వ తేదీ సోమవారం ఉదయం 6.30 నుంచి 9.30 వరకు ఆయుష్ యోగా కేంద్రంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు ఖండే ఆనంద్ గురూజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిరాం ఆసుపత్రి సహకారంతో బీపీ, ఆర్ఎస్, బిఎంఐ పరీక్షలు ఉచితంగా చేయబడతాయని, వీటితో పాటు సుమారు రూ. 2వేలు విలువ గల కిడ్నీ పరీక్షలు, లిపిడ్ ప్రొఫైల్ పరీక్షలు, గుండెకు సంబంధించిన ఈసీజీ, టు డి ఎకో పరీక్షలు, మహిళలకు థైరాయిడ్ పరీక్షలు కేవలం రూ.450లకు పై పరీక్షలు అన్నీ నిర్వహించబడును. కావున యోగా సభ్యులు, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే రక్తదాన శిబిరంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఎండ వేడిమి నివారించే కిట్స్ అందజేత

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి నంద్యాల పట్టణంలోని ట్రాఫిక్ పోలీసులకు ఎండాకాలంలో ట్రాఫిక్ పాయింట్లలో నిలబడి విధులు నిర్వహించడం కష్టంగా ఉంటుందని, వారికి కొంత ఉపశమనాన్ని కలిగించేందుకు ఎండ వేడిని తగ్గించే విధంగా ఉండేందుకు ఎండ వేడిని నివారించే పర్సనల్ కిట్స్ లను శ్రీ కాత్యాయని మెడికల్స్ అండ్ సర్జికల్స్,సెవెన్ హిల్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ రెంటాల మారుతీకుమార్ సహకారంతో పర్సనల్ కిట్స్ లను అనగా కౌబాయ్ టోపీలు, చలువ కళ్లద్దాలు, తెలుపు, నీలం టోపీలను ట్రాఫిక్ పోలీసులకు అందజేయడం జరిగింది. ఈ పర్సనల్ కిట్స్ లను జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీ, నంద్యాల టౌన్ డిఎస్పీ, మారుతికుమర్, ఆర్మడు రిజర్వు పోలీస్ అడిషనల్ ఎస్పీల చేతుల మీదుగా ట్రాఫిక్ పోలీసులకు అందజేయడం జరిగింది.

స్వీపర్‌కు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - బనగానపల్లె: స్వీపర్ మద్దిలేటి కర్మకాండల కోసం బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి కార్యాలయంలో మద్దిలేటి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ మద్దిలేటి 25 ఏళ్ల నుంచి పారిశుద్ధ కార్మికుడిగా పనిచేస్తూ ఉన్నత సేవలు అందించారని రెండు రోజుల క్రితం మద్దిలేటి ఆకస్మిక మృతి చెందాడన్న వార్త తనని కలిసి వేసిందన్నారు. మద్దిలేటి విధుల పట్ల అంకితభావంతో పనిచేసేవారని గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

పగలే వెన్నెల

విశాలాంధ్ర-చాగలమర్రి : మండల పరిధిలోని పెద్ద బోధనము గ్రామంలో జాతీయ రహదారిపై నిత్యము ప్రమాదాలకు గురవుతుండడంతో గ్రామస్తుల నిరసనలు,పోలీసు అధికారుల ఆదేశాల మేరకు పెద్ద భోదనం జాతీయ రహదారి మధ్యలో సర్వీస్ రోడ్లలో ఫ్లడ్లైట్లను ఏర్పాటు చేశారు. రాత్రి వేళలో వెలుగుతుండడంతో ప్రమాదాలు తగ్గాయని చెప్పవచ్చు అయితే గత వారం రోజుల నుండి పగలు లైట్లు పడుతున్నాయి.రాత్రి వేళలో ఆరిపోవడం జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు.లైట్లను రిపేర్ చేసి రాత్రివేళలా మాత్రమే వెలిగేలా చూడాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్షలు

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : 2023 -24 విద్యా సంవత్సరానికి గాను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి,ఇంటర్ ఫస్టియర్ కోర్సుల్లో ప్రవేశం నిమిత్తం ఆదివారం ప్రవేశ పరీక్షలు నిర్వహిం చారు. జూపాడు బంగ్లా లోని స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఉదయం 10 గంటలకు నిర్వహించిన ఐదో తరగతి ప్రవేశ పరీక్షకు 180 మంది విద్యార్థులు గైరజరయ్యారని కళాశాల ప్రిన్సిపల్ రాజు తెలిపారు.760 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 577 మంది విద్యార్థులు హాజరైనట్లు ఆయన తెలిపారు.మధ్యాహ్నం నిర్వహించిన ఇంటర్ ఫస్టియర్ ప్రవేశ పరీక్షకు 482 మంది గాను 376 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆయన చెప్పారు. 106 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సీట్లు కేటాయిస్తారని ప్రిన్సిపల్ రాజు వివరించారు. ప్రవేశ పరీక్షల అబ్జర్వరుగా డి.వెంకటస్వామి, ఎగ్జామ్ చీఫ్ గా రాజు వ్యవహరించారు.

నీటి సౌకర్యం లేక...

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని చాగలమ్మ చెంచు కాలనీలో ప్రాథమిక పాఠశాల వద్ద లక్షలాది రూపాయలు వెచ్చించి. ఏర్పాటు చేసిన మరుగుదొడ్డి నిరుపయోగంగా మారింది. పాఠశాల ఎదుట నిర్మించిన మరుగుదొడ్డికి నీటి సౌకర్యం లేక పోవడంతో నిరుపయోగంగా ఉంది. లక్షలాది రూపాయలు వెచ్చించినా చిన్నారులు, మహిళలకు ఉపయోగం లేకుండా పోయింది. మరుగుదొడ్డిపై ఏర్పాటు చేసిన నీటి ట్యాంకు పగిలిపోయింది. దీంతో నీరు లేక ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి నీటి సౌకర్యం కల్పించి మరుగుదొడ్డి ఉపయోగపడేలా చూడాలని చెంచులు కోరుతున్నారు.

మోదీని గద్దెదించాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : కార్పొరేట్ శక్తులకు అండగా ఉన్న నరేంద్ర మోడీని గద్దె దించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు శంసుల్ హక్, మండల అధ్యక్షులు బరగొడ్ల హుస్సేన్ భాష అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జై భారత్ సత్యాగ్రహ పోస్టర్లను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నో వాగ్దానాలు ఇచ్చిందని అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించిందన్నారు.ఈనెల 24న చలో విజయవాడ కార్యక్రమం విజయవాడలోని జింఖాన మైదానంలో జరగనున్నదన్నారు. జై భారత్ సత్యాగ్రహ సభలో ప్రతి ఒక్కరు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

క్రికెట్ కిట్ అందజేత

విశాలాంధ్ర - బనగానపల్లె : పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి నివాసంలో బీసీ సతీమణి బీసీ ఇందిరమ్మ మండలం పరిధిలోని రాళ్లకొత్తూరు గ్రామానికి చెందిన యువకులకు ఉచితంగా క్రికెట్ కిట్ అందించడం జరిగింది. బిసి ఇందిరమ్మ మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు ఆటలు కూడా ఎంతో ముఖ్యమని అన్ని రంగాలలో గెలిచి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

బీజేపీని సాగనంపుదాం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఏప్రిల్ 14 నుంచి 30వ తేదీ వరకు సీపీఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో జరుగు ప్రచార బేరి కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లి మండలం సింగరాజు పల్లి గ్రామంలో ప్రచార బేరి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాసులు, కొత్తపల్లి మండల కార్యదర్శి కె వెంకట శివుడు, పాములపాడు మండల కార్యదర్శి వి ప్రసాద్ గ్రామ శాఖ కార్యదర్శి జై చిన్న స్వాములు మాట్లాడుతూ రెండవసారి బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోట్లుగా మార్చడం జరిగిందన్నారు. కార్మికులను కుల మత ప్రాంతాల పేరుతో విభజించే దుర్మార్గమైన ఆలోచనలు బిజెపి చేస్తుందని వీటికి అన్నిటికి వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. అదేవిధంగా సిద్దేశ్వరం అలుగునిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపాలు,హుస్సేనయ్య, టి.ఉషన్నయ్య, జి.రమణ, కే.రాముడు జై శివ సురేష్, జె.శ్రీను, ఆంజనేయులు, ఏఐటియుసి నాయకులు తాజుద్దీన్, పాల్గొన్నారు.

విశాలాంధ్ర - బనగానపల్లి: బనగానపల్లె పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ కూడలి నందు పదవరోజు ప్రచారం బేరి కార్యక్రమాన్ని నిర్వహించిన నంద్యాల జిల్లా గిరిజన సమైక్య అధ్యక్షుడు కాలింగ రాముడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు హిందువులు భారతదేశంలో అన్నదమ్ములుగా కలిసి ఉన్న వారిని మత చిచ్చు రాజకీయాలతో చిచ్చు రేపుతున్నా నరేంద్ర మోడీ, అమీషాలకు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సమైక్య లీడర్ కిషోర్ మైనార్టీ నాయకులు భాష ,రఫీ పాల్గొన్నారు.

శాంతిభద్రతల పై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లా, పట్టణ పరిధిలో జనాభా పెరిగిపోతుండడంతో ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించేందుకు ప్రశాంత వాతవరణం కల్పించే దిశగా జిల్లాలో నేర నివారణలో భాగంగా జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి నంద్యాల పట్టణంలో రాత్రి గస్తీని 4 సెక్టర్లుగా విభజించారు. రాత్రి పెట్రోలింగ్, గస్తీని పటిష్టం చేశారు. అత్యవసరమైతే తప్ప అర్ధరాత్రి వేళల్లో అనవసరంగా రోడ్లపై తిరగకూడదని యువతను హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే నంద్యాల జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా శక్తి టీంకు 06 వాహనాలు, ఉమన్ హెల్ప్ డెస్క్ కు 29 వాహనాలు, బ్లూ కోట్స్ కు 58 వాహనాలు ఉండగా మరి వాటికి అదనంగా 15 కొత్త హీరో గ్లామర్ టూ వీలర్ వాహనాలను గస్తీ నిమితం వినియోగించనున్నట్లు ఎస్పీ తెలిపారు. పట్టణంలోని ఆయా పోలీసుస్టేషన్ ల పరిధులలో 20 రూట్ మొబైల్స్ గస్తీ వాహనాలను ఏర్పాటు చేశారు. ప్రజల కోసం నంద్యాల పోలీసులు ఉన్నారనే భద్రత భావాన్ని ప్రజల్లో పెంపొందించేందుకు భద్రతా చర్యలు చేపట్టామన్నారు.జిల్లాలోని రద్దీ , ప్రధానమైన, ముఖ్యమైన, సమస్యాత్మకమైన ప్రాంతాలలో పోలీసు అధికారులు నేర నివారణే లక్ష్యంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసి గట్టి నిఘాను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నంద్యాల పట్టణంలోనే 239 సిసి కెమరాలు ఉండగా అందులో 62 బృహస్పతి సిసి కెమెరాలు, 117 మ్యాట్రిక్స్ సిసి కెమెరాలతో నిఘాను పటిష్టంగా ఉంచామన్నారు. 2023లో నంద్యాల నగరాన్ని పూర్తి సేఫ్ పట్టణంగా మార్చేందుకు గట్టి చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రమణ, డిఎస్పీ మహేశ్వర రెడ్డి తదితరులు అధికారులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకై రజకులు ఏకం కావాలి

విశాలాంధ్ర - నంద్యాల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రజకుల హక్కుల సాధనకై పోరాడాలని ఏపీ రజక ఎస్సీ సాధన చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు నందవరం శ్రీనివాసులు పిలుపునిచ్చారు. నంద్యాల పట్టణం రెవెన్యూ నిశాంతి భవన్ నందు ఆదివారం రజక కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నందవరం శ్రీనివాసులు మాట్లాడుతూ తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, నంద్యాల, కర్నూలు జిల్లాలలో అనేక చోట్ల రజకులపై దాడులు జరగడాన్ని తీవ్రంగా ఖండించారు. పశ్చిమగోదావరి జిల్లాలో వాలంటీర్ దుర్గా అనే రజక మహిళపై కొందరు వ్యక్తులు మానసికంగా శారీరకంగా వేధించి హింసించడం జరిగిందని, కాబట్టి రాష్ట్రంలో రజకులకు ఎస్సీ ఎస్టీ మాదిరిగా రజక యాక్ట్ ను వెంటనే అమలు చేసి, రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం నంద్యాల జిల్లా రజక కమిటీని ఎన్నిక చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షునిగా జూటూరు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా వెంకటేశ్వర్లు, మురళీమోహన్, చాణక్య, ప్రధాన కార్యదర్శిగా ధూపాటి చిన్న, కార్యదర్శులుగా మేకల సుబ్బన్న, డి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శులుగా రామకృష్ణ, రత్నమయ్య, నందమూరినగర్ ఆంజనేయులుతో పాటు జిల్లా కమిటీ సభ్యులను ఎన్నిక చేయడం జరిగింది. అనంతరం ఎన్నికైన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జూటూరు వెంకటేశ్వర్లు, ధూపాటి చిన్న మాట్లాడుతూ రజక అభివృద్ధికి, రజక ఎస్సీ సాధన కోసం సంఘం యొక్క నియమాలను పాటిస్తూ, రజక హక్కుల సాధనకై ప్రభుత్వాలపై అలుపెరగని పోరాటాలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

అహోబిళానికి ఎమ్మెల్సీ పాదయాత్రగా

విశాలాంధ్ర - చాగలమర్రి : అహోబిలం లక్ష్మీనరసిం హస్వామి దర్శనార్థం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పాదయాత్ర చేపట్టారు. శుక్రవారం రాత్రి పులివెందులలో కుటుంబ సభ్యులు, మిత్రులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర ప్రారంభించారు. ఆదివారం రాత్రి కడప జిల్లా నెమళ్ళదిన్నె గ్రామం మీదుగా నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం రాంపల్లె,చిన్నబోధనంగ్రామాల వరకు పాదయాత్ర కొనసాగించారు. పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ముందు తాను గెలుపొందితే పాదయాత్ర ద్వారా మొక్కుబడి తీర్చుకుంటానని చెప్పడంతో ఈ పాదయాత్ర చేస్తున్నట్లు ఎమ్మెల్సీ పేర్కొన్నారు.తిప్పనపల్లె,క్రిష్టాపురం,బాచెపల్లె మీదుగా - ఆహోభిళం చేరుకొని లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని పాదయాత్ర ముగుస్తుందన్నారు. టిడిపి నాయకులు నరసింహారెడ్డి,వెంకటేశ్వర రెడ్డి,బయ్యపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీటి కోసం ప్రజల ఇక్కట్లు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలం లోని చిన్నబోధనం పాత కాలనీలో తాగునీటి ఎద్దడి నెలకొంది. ఆదివారం కాలనీలో నీటి బోరు పనిచేయక పోవడంతో నీటి కోసం కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాలనీ నుంచి కిలోమీటరు దూరంలో ఉన్న పెదబోధనం గ్రామం వద్ద గల గంగమ్మ గుడి వద్ద గల పంప్ హౌస్ నుంచి వచ్చే నీటిని పట్టుకొని ఎద్దుల బండ్ల ద్వారా,ద్విచక్ర వాహనాల మీద తీసుకెలుతున్నారు. ఎండలు అధికం కావడంతో ప్రజలు తాగు నీటి కోసం ఇక్కట్లకు గురయ్యారు.

సిఐ, ఎస్ఐలు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - బనగానపల్లె: బనగానపల్లె నూతన సీఐగా మల్లికార్జున గుప్తా, ఎస్సైలుగా నవీన్ బాబు, వీరాంజనేయులు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ బనగానపల్లె సిఐగా పనిచేసిన సుబ్బరాయుడు అనంతపురం జిల్లాకు బదిలీ అయ్యారు. ఎస్సై వన్ గా పనిచేసిన రామిరెడ్డి మెడికల్ లీవ్ పెట్టుకోగా, ఎస్సై టు పనిచేసిన శంకర్ నాయక్ బేతంచర్లకు కొన్ని నెలల క్రితం బదిలీ కాగా వీరి స్థానంలో వీరాంజనేయులు ,నవీన్ బాబు నూతన ఎస్సైలు బాధ్యతలు స్వీకరించారు. ఎస్సైలు ఇద్దరూ నంద్యాల విఆర్ నుంచి రావడం జరిగింది.

యువకుడి హత్య

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం మూల్సాగరం ఇస్లాంపేటకు చెందిన సద్దాం హుస్సేన్ (23) అనే యువకుడు హత్యకు గురయ్యారు. నంద్యాల ఆటోనగర్ సమీపంలో అతని హత్య చేసినట్లు తెలిసింది ఇతను ఎలక్ట్రీషియన్ పని, వెల్డింగ్ పని పని చేసుకుని జీవనం సాగించేవాడు. హత్యకు కారణాలు తెలియాల్సి ఉంది.నంద్యాల తాలూకా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఘనంగా బసవన్న జయంతి

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని బసవన్న కట్ట వద్ద బసవేశ్వర జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. వీర శైవ లింగాయత్ సంఘ సభ్యులు ప్రసాదు, అమరేష్ ఆధ్వర్యంలో బసవన్న కట్ట బసవేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు, రహదారి.వెంట వెళ్లే ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో లింగాయత్ సంఘ సభ్యులు కోరే ప్రభాకర్,మహేష్,విశ్వనాథ్ పాల్గొన్నారు.

వైభవంగా శత వార్షికోత్సవం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని తిమ్మనాయునిపేట గ్రామంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ శతవార్షికోత్సవ సంబరాలను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం నిర్మించబడి, ఆలయంలో అమ్మవారిని ప్రతిష్టించబడి నేటితో 100 సంవత్సరాలు పూర్తి కావడంతో మూడు రోజులు పాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ పాలక మండలి అధ్యక్షుడు సుధాకర్ శెట్టి, సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి లో పాల్గొన్నారు. ఇరువురికి వైఎస్ఆర్సిపి నాయకులు పాలక మండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందుతూ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండేలా అమ్మవారు దీవించాలని కోరుకున్నారు. బనగానపల్లి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి ఇందిరా రెడ్డి గ్రామానికి చేరుకునిఅమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలలో పాల్గొన్నారు. శతవార్షిక ఉత్సవాలకు జమ్మలమడుగు, తాడపత్రి, కోయిలకుంట్ల, బనగానపల్లి తదితర పట్టణాల నుండి ఆర్యవైశ్యులు భారీగా తరలివచ్చారు. ఆళ్లగడ్డ డి.ఎస్.పి సుధాకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు పేరం సత్యనారాయణ రెడ్డి,తిమ్మారెడ్డి గురువిరెడ్డి, కుమార్, బాబూజీ, టిడిపి నాయకులు కోటపాడు శివరామిరెడ్డి, గోపాల్ ఉత్సవాలలో పాల్గొన్నారు.

కార్మికులకు పథకాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర - బనగానపల్లె: భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు సంక్షేమ బోర్డు పథకాలు మంజూరు చేయాలని ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ శివ బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ అధ్యక్షులు కుళ్లాయి స్వామి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డి శివ బాలకృష్ణ హాజరయ్యారు. బాలకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మిక దినోత్సవ మేడే సందర్భంగా ఏఐటీయూసీ అనుబంధ ప్రజా సంఘాలలో జెండా ఆవిష్కరణ వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.భవన నిర్మాణ కార్మికులు అనుకోకుండా ప్రమాదంలో వికలాంగులగా మారితే సంక్షేమ బోర్డు ద్వారా వచ్చే ఆర్థిక సాయం అందడం లేదని, భవన నిర్మాణ కార్మికుల కొరకు కోట్ల రూపాయల్లో సెస్సు వసూలు చేస్తున్న భవన నిర్మాణ కార్మికులకు చేరడం లేదని తీవ్రంగా విమర్శించారు.సిపిఐ నాయకులు ఖాదర్, మహిళా సమైక్య నాయకురాలు రామసుబ్బమ్మ పాల్గొన్నారు.

మార్కెట్ ప్రసాద్‌కు రోటరీ క్లబ్ అవార్డు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణంలో ఎన్విఎస్ రోటరీ భవనం నందు ఆదివారం లక్కబోయిన ప్రసాద్ కు రోటరీ క్లబ్ తరఫున బెస్ట్ సర్వీస్ అవార్డు ఇచ్చి సన్మానం చేశారు.మహానంది దేవస్థానానికి నిత్యం అన్నదానానికి సరిపడే కూరగాయలు ఇతర వస్తువులు ఇవ్వడం సందర్భంగా అలాగే మహాశివరాత్రికి 25 టన్నుల కూరగాయలు కాళహస్తికి ఇవ్వడం జరిగింది. రోటరీ మాజీ గవర్నర్ పిడిజి రామలింగారెడ్డి, అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ వి అనిల్ కుమార్, ఎంసీ మోహన్ రెడ్డి, ఎస్ నాగరాజారావులు మార్కెట్ ప్రసాద్ కు అవార్డు ఇవ్వడం జరిగింది.

రాష్ట్రస్థాయి బండలాగు పోటీలు

విశాలాంధ్ర - మిడుతూరు : మండల కేంద్రమైన మిడుతూరులో మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం సందర్భంగా మే 1న రాష్ట్రస్థాయి ఆరు పండ్ల విభాగం బండలాగు పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ నిర్వాహకులు కాతా రామచంద్రారెడ్డి తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 40,000 వేలు రెండో బహుమతి 30,000వేలు మూడో బహుమతి20,000 వేలు నాలుగో బహుమతి 15,000 వేలు ఐదవ బహుమతి 10,000 వేలు ఆరో బహుమతి 6,000 వేలను ఇవ్వనట్లు తెలిపారు. బహుమతి రాని ప్రతి కాడికి కన్సోలేషన్ బహుమతి కింద 2,000 వేలను ఇస్తామన్నారు. పోటీలలో పాల్గొనే వృషభ రాజుల యజమానులు ప్రవేశ రుసుము రూ.500 చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా నంద్యాల పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు గౌరు వెంకట్ రెడ్డి, తెదేపా పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి హాజరవుతున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - నంద్యాల : ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నంద్యాల నియోజకవర్గ పరిధిలో 12 మంది లబ్ధిదారులకు 8 లక్షల 28 వేల రూపాయల విలువ గల చెక్కులను నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికి నియోజకవర్గ పరిధిలో 4 కోట్ల 85 లక్షల 48 వేల రూపాయలను సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలోనికి రాని రోగాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగిందని, అంతే కాకుండా అనేక రోగాలకు ఆపరేషన్లను నిర్వహించడం జరిగిందని తెలిపారు. పేదవారి ఆరోగ్యానికి, జీవితాలకు అండగా నిలుస్తానని చెప్పిన సీఎం వైఎస్ జగన్ మాటకు కట్టుబడి లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుండి ఆర్థిక భరోసా కల్పిస్తున్నాడని తెలిపారు.

పనిచేయని చేతి పంపు

విశాలాంధ్ర - రుద్రవరం : మండల పరిధిలోని గోనంపల్లి గ్రామంలో చేతిపంపు చెడిపోవడంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. ఆదివారం గ్రామస్తులు మాట్లాడుతూ గోనంపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్ వద్ద ఉన్న బోరింగు చెడిపోయి పనిచేయకపోవడంతో తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ప్రస్తుత వేసవి సమయంలో బోరింగు చెడిపోయి మరమ్మతులకు నోచుకోక పోవడంతో త్రాగేందుకు,మూగజీవాలకు నీరు లేక ఎన్నో ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే పనిచేయని బోరింగ్ ను మరమ్మతులు చేసి నీటి ఎద్దడి లేకుండా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పంటల సాగుకు అనుమతించండి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : ఉపాధి కల్పించకుంటే కనీసం తాము ఇచ్చిన భూములలో అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమ యజమాన్యం పంటలసాగుకు అనుమతించాలని అంకిరెడ్డిపల్లి భూ బాధిత రైతులు కోరుతున్నారు. ఆదివారం జనసేన పార్టీ నాయకుడు నాగేంద్ర ఆధ్వర్యంలో కొందరు రైతులు తాము అల్ట్రాటెక్కుకు కోల్పోయిన భూములలో పర్యటించారు. భూ బాధిత రైతులు మాట్లాడుతూ తుమ్మలపెంట గ్రామ పరిధిలోని అల్ట్రాటెక్ పరిశ్రమ కోసం తరాలుగా జీవనోపాధి పొందుతున్న సారవంతమైన భూములను ఇచ్చామని అయినా యాజమాన్యం తమ కుటుంబాలలోని అర్హులైన వారికి ఉద్యోగాలు, కనీసం ఉపాధి కల్పించడం లేదని తెలిపారు. భూములు కోల్పోవడంతో బతుకుతెరువు కోల్పోయిన యాజమాన్యం పట్టించుకోవడం లేదన్నారు. యాజమాన్యం వందల సంవత్సరాలకు సరిపడా ఖనిజ సంపదఉన్న భూములను కొనుగోలు చేసి రైతులను బికారులు చేసిందన్నారు. కంపెనీ కొనుగోలు చేసిన సాగు భూములన్ని నేడు బీడు భూములుగా మారుతున్న యాజమాన్యం కరుణించడం లేదని ఆరోపించారు. భూములు కోల్పోయిన రైతులకుఉపాధి కల్పించడం లేదు కాబట్టి పంటల సాగు కన్నా అనుమతించాలని వారు డిమాండ్ చేశారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 24, ఏప్రిల్ 2023

పెత్తందార్ల సింహ స్వప్నం కామ్రేడ్ బండమీద వెంకటేశ్వర్లు

అమరుల ఆశయం కోసం పోరాడాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య

విశాలాంధ్ర - ఆస్పరి : బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు, పేద ప్రజల నాయకుడు, ఎర్రజెండ ముద్దుబిడ్డ, పెత్తందార్ల సింహ స్వప్నం స్వర్గీయ కామ్రేడ్ పుప్పాల దొడ్డి బండమీద వెంకటేశ్వర్లు అని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పుప్పాల దొడ్డి గ్రామంలో బండమీద వెంకటేశ్వర్లు గారి 39వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా గ్రామములోని మారెమ్మ దేవాలయం నుండి, గ్రామ పురవీధుల గుండా, వెంకటేశ్వర్లు స్థూపం వరకు భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వర్లు స్తూపం వద్ద వివిధ గ్రామాల నుండి వచ్చిన సిపిఐ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు కామ్రేడ్ వెంకటేశ్వర్లు అమర్ రహే, అమరుల ఆశయాలను కొనసాగిస్తాం అంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం ఎర్రజెండా చేతపట్టి, మార్క్సిజం, లెనినిజంను ప్రజలకు అనువదిస్తూ గ్రామాల్లో ప్రజలను చైతన్యవంతం చేసి వారికి అండగా ఉండి కమ్యూనిస్టు పార్టీ జెండాను ముందుకు తీసుకు వెళ్లిన వ్యక్తి కామ్రేడ్ వెంకటేశ్వర్లు అన్నారు. ఆనాటి కాలంలో భూస్వామ్య, పెత్తందారులకు వ్యతిరేకంగా అంటరానితనం, వెట్టిచాకిరి నుండి ప్రజల విముక్తి కోసం ముందుండి పోరాటం కొనసాగించారన్నారు. పత్తికొండ నియోజకవర్గంలో చదువుల రామయ్య నాయకత్వంలో కారుమంచి పీర్కా గ్రామాల్లో పెద్ద ఎత్తున పోరాడి అనేక గ్రామాలను విముక్తి చేసిన ఘనత కమ్యూనిస్టు పార్టీ బండమీద వెంకటేశ్వర్లకే దక్కిందన్నారు. గ్రామాలలో కమ్యూనిస్టు పార్టీ బలపడితే తమ ఆటలు సాగవని గ్రహించిన భూస్వామ్య ,పెత్తందారులు 1984 ఏప్రిల్ 23వ తేదీన కామ్రేడ్ బండమీద వెంకటేశ్వర్లును అత్యంత క్రూరంగా హతమార్చడం జరిగిందన్నారు. అయితే నేడు గ్రామాల్లో వెంకటేశ్వర్లులాంటి వ్యక్తులు వందలు వేలల్లో పుట్టుకురావడం జరిగిందన్నారు. కమ్యూనిస్టు పార్టీని ప్రజా సంఘాలను బలోపేతం చేసి గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం పాలక ప్రభుత్వాల పైన ఒత్తిడి తేవడానికి సమరశీల పోరాటాలు నిర్వహించి అమరుల వారసత్వాన్ని, ఆశయాలను కొనసాగించినప్పుడే వెంకటేశ్వర్లుకు నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని అన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాదని మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేసే కుట్రలు పన్నుతున్నారని, ఈ మధ్యకాలంలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు జరిగిన తీరు చూస్తుంటే రాజకీయాలు డబ్బు రాజకీయాలు మారాయన్నారు. ధన రాజకీయాలు పోవాలని, సామాన్యులు, రైతులు, కార్మిక వర్గాల నుంచి ఎమ్మెల్యే, ఎంపీలుగా గెలిచి ప్రజావాణిని అసెంబ్లీ, పార్లమెంటుల్లో వినిపించాలి. రాబోవుకాలంలో డబ్బు రాజకీయాలకు వ్యతిరేకంగా గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆ దిశగా గ్రామాలలో సభలు సమావేశాలు నిర్వహించాలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు సాహెబ్, రంగన్న, జిల్లా సమితి సభ్యులు నాగేంద్రయ్య, తిమ్మయ్య, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ సురేంద్ర, మాజీ సర్పంచ్ శరవన్న, మాజీ ఎంపీటీసీలు హాలిగేరప్ప, రవీంద్ర, మండల సహాయ కార్యదర్శి రాజశేఖర్, సిపిఐ సీనియర్ నాయకులు సుంకన్న, శ్రీనివాసులు, దస్తగిరి, శివన్న, ఈరన్న, హనుమంతు, వీరేష్, గిడ్డయ్య, రంగన్న, రామాంజనేయులు, రామిరెడ్డి, వెంకటేశులు, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మన్న, రమేష్, నాయకులు దస్తగిరి, రంగప్ప, రామాంజనేయులు, చంద్ర, ఏఐఎస్ఎఫ్ నాయకులు రేవంత్, కుమార్, మహేష్, పవన్ లు పాల్గొన్నారు.

పదోన్నతులను క్రమబద్ధీకరించి బదిలీలు చేపట్టాలి

విశాలాంధ్ర - కర్నూలు : రాష్ట్రవ్యాప్తంగా జనవరి నెలలో ఉపాధ్యాయులకు సర్దుబాటు పేరుతో కల్పించిన పదోన్నతులను క్రమబద్ధీకరించి, బదిలీల ప్రక్రియ వెంటనే చేపట్టాలని ఎస్టియు జిల్లా అధ్యక్షుడు ఎస్. గోకారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సలాం ఖాన్ ఎస్టీయు భవనంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కే జనార్ధన్ అధ్యక్షతన ముఖ్య నాయకుల

సమావేశం జరిగినది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి నెలలో రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులకు సర్దుబాటు పేరుతో కల్పించిన పదోన్నతులను క్రమబద్ధీకరించి , ఉపాధ్యాయులకు శాశ్విత బదిలీల కోడును రూపొందించి,ఈ వేసవి సెలవులలోనె పదవ తరగతి మూల్యాంకనం పూర్తి అయిన వెంటనే బదిలీల ప్రక్రియను మొదలుపెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. గౌరవ పాఠశాల ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ గారు క్షేత్ర స్థాయిలో సమస్యలను పరిశీలించకుండా, అధికారులను,ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేస్తూ సస్పెన్షు,నోటీసులు ఇవ్వడం సరి కాదని,పర్యటనలో వారి దృష్టికి వచ్చిన లోపాలుంటే సూచనలు,సలహాలూ ఇవ్వాలని కోరారు. సస్పెన్స్,నోటీస్ లను వెంటనే ఉపసంరించుకోవాలని డిమాండ్ చేశారు.లేకుంటే ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. పాదయాత్రలో గౌరవ ముఖ్యమంత్రి వారంలో రద్దు చేస్తామన్న సి.పి.ఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను అమలు చేసి, యిచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. పి .ఆర్. సి బకాయిలు, డిఏ బకాయిలు మంజూరు చేయాలన్నారు. జెడ్పిపిఎఫ్ ,ఏ.పీ .జి .ఎల్ .ఐ ఫైనల్ పేమెంట్లు, లోన్లు త్వరితగతిన మంజూరు చేయాలన్నారు. కస్తూరిబా ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు యం టి.యస్.ను అమలు చేయాలన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీస్ నిబంధనలను రూపొందించి,పదోన్నతులు,బదిలీల చేపట్టాలన్నారు. ఆదర్శ ఉపాధ్యాయులకు ఆరోగ్య కార్డులను మంజూరు చేయాలని, 12వ పిఆర్సి కమిషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర మైనారిటీ కన్వీనర్ ముదాసిర్, సీనియర్ నాయకులు,నాగరాజు, ఉస్మాన్, గోవింద్,మాదన్న,దేవదాస్,సురేష్,షఫీ,శ్రీనివాసులు,గోవింద్ నాయక్,హుస్సేన్,మూర్తుజా వలి, పవిత్రన్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

విశాలాంధ్ర -గూడూరు : పట్టణానికి కి చెందిన గొల్ల ధనుంజయ(36)సంవత్సరాలు, ఇతనికి ఒక కొడుకు కూతురు సంతానము కలరు. పట్టణంలో తనకున్న 4.40 ఎకరాల పొలంలో పత్తి పంట సాగుకై వెళ్లి పొలానికి నీళ్లు అందించే నిమిత్తం పొలంలోని ఎలక్ట్రికల్ స్టార్టర్ ను ఆన్ చేయగా ప్రమాదవశాత్తు షాక్ కొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తండ్రి వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు గూడూరు పోలీస్ స్టేషన్ ఆంజనేయులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఎమ్మిగనూరు డిపో కమిటీ ఆధ్వర్యములో ఏపీఎస్ఆర్టీసీలో పనిచేస్తున్న ఆఫీసర్లు, డ్రైవరు, కండక్టరు, గ్యారేజీ సిబ్బంది, అవుట్సోర్సింగ్ ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బందికి ఎండ వేడిని తట్టుకోవడం కోసం నేషనల్ మజ్దూర్ యూనియన్అధ్యక్ష ,కార్యదర్శులు ఎస్ఎమ్. రఫిక్, ముస్తాక్ అహ్మద్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను పంచి పెట్టడం జరిగింది. డిపో అడ్వైజర్ యు . గోపాల్ ఏ డి సి, రామాంజనేయులు ఏ డి సి,డిపో ట్రెజరర్ జిబి నవాజ్ , గ్యారేజీ సహాయ కార్యదర్శి ఓంకార్, బాబు సెక్యూరిటీ కానిస్టేబుల్ చలపతి రావులు పాల్గొని అందరికి మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు.

టీడీపీ కార్యకర్తకు పరామర్శ

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : అనారోగ్యం బాగా లేక టిడిపి నాయకులు తిరుపతి కుమారుడు రాజశేఖర్ ఓర్వకల్లు మండలం హుస్సేనపురం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త తిరుపతి కుమారుడు రాజశేఖర్ ఆరోగ్యం బాగాలేక కర్నూలు పట్టణం కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ పరామర్శించడానికి మాజీ పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరిత రెడ్డి రెడ్డి ఆదివారం కిమ్స్ హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి డాక్టర్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఆమె డాక్టర్లకు సూచించారు. ఆమె వెంట మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మల్లెల రాజశేఖర్ , ఓర్వకల్లు మండలం తెలుగు యువత అధ్యక్షుడు రామ చంద్రుడు,మైనారిటీ నాయకుడు రజాక్ బాషా పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్ర విజయవంతం

విశాలాంధ్ర - హొళగుంద : హొళగుంద లో రాష్ట్ర టిడిపి కారనిర్వాక కార్యదర్శి వైకుంఠం మల్లికార్జున వ్యక్తిగత కార్యాలయంలో ఆదివారం టిడిపి నారా లోకేష బాబు యువగళం పాదయాత్రను విజయవంతం చేసినందుకు హొళగుంద మండలం స్థానిక నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆలూరు నియోజకవర్గ టీడీపీ మాజీ ఇంచార్జ్ వైకుంఠం మల్లికార్జున చౌదరి మాట్లాడుతూ ఎన్నికలు దగ్గరపడుతున్న సందర్భంగా మన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఐక్యంగా ఉండి , ప్రతి ఒక్కరు కలిసి మెలిసి కష్టపడి రాబోయే 2024లో జరగబోయే ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం దేవేంద్రప్ప మాజీ మండల కన్వీనర్ గజ్జెహల్లి సిద్ధప్ప టీడీపీ సీనియర్ నాయకులు ఈగోవిందు గౌడ్ , మాజీ ఎంపిపి భీమలింగప్ప చౌదరి, ఎర్రిస్వామి, గుర్రం అనిల్ మాజీ మండల కన్వీనర్ ఈరన్న గౌడ్, అయ్యప్ప, గిరి, వలి, గౌతమ్ నాయుడు, హొళగుంద వైకుంఠం యువత, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బసవ జయంతి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరులో ఆదివారం బసవ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మల్లికార్జున దేవాలయం నుండి బసవన్న చిత్రపటంతో గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా పెద్దబావి వరకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బసవన్న జన్మదినాన్ని పురస్కరించుకుని కర్నాటక , ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ మహారాష్ట్రలలో లింగాయత్లు దీనిని జరుపుకుంటారు . బసవన్న లింగాయత్ స్థాపకుడు, అతని పుట్టినరోజు కొత్త యుగానికి నాందిగా భావిస్తారు. దీనిని బసవన్న శకం లేదా బసవేశ్వర శకం అని పిలుస్తారు . హిం దూ క్యాలెండర్ ప్రకారం , బసవేశ్వరుని పుట్టినరోజు సాధారణంగా వైశాఖ మాసం 3వ రోజున వస్తుంది. వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, మాజీ వీఆర్వో రామలింగారెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పంపాపతిస్వామి, యువకులు పాల్గొన్నారు.

మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం దేశాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : మోదీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశ రక్షణ బేరి కార్యక్రమం ఓర్వకల్ మండలం నన్నూరు గ్రామంలో ప్రారంభమైంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.ఎన్. రసూల్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న సిపిఐ మండల కార్యదర్శి పి సుధాకర్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి మహబూబ్ బాషా ఈ ప్రచార బేరిలో పాల్గొన్నారు నన్నూరు గ్రామంలో ప్రారంభమై లొద్ది పల్లె, ఉయ్యాలవాడ, ఉప్పలపాడు ,కొంతలపాడు, గుట్టపాడు, హుసేనాపురం, సోమాజులపల్లె ,చెన్నం శెట్టి పల్లె , వెంకటాపురం, ఓర్వకల్లు , గ్రామాలమీదుగా కొనసాగింది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ ఎన్ రసూల్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న మాట్లాడుతూ దేశం బాగుపడాలంటే నరేంద్ర మోడీని గద్దె దింపాలని లేదంటే దేశం సర్వనాశనం అయిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు అధికారంలోకి రాకముందు కార్మికులకు కర్షకులకు మొత్తం ప్రజానీకానికి అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ దేశాన్ని అధోగతి పాలు చేస్తున్నారని విమర్శించారు పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర సరుకులు కరెంటు చార్జీలు విపరీతంగా పెంచుతూ ప్రభుత్వ రంగాన్ని అమ్మేస్తూ లక్షల కోట్లు కొల్లగొడుతూ బడా పెట్టుబడిదారులు కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని అన్నారు .చరిత్రను వక్రీకరిస్తూ పాఠ్యపుస్తకాలలో గాంధీ భగత్ సింగ్ లాంటి

స్వాతంత్ర సమరయోధుల చరిత్రను తీసివేసి బిజెపి ఆర్ఎస్ఎస్ యొక్క లక్ష్యాలను దేశ ప్రజలపై రుద్దాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు గ్రామీణ పేదలైన వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ చట్టం వరంలా ఉందని అలాంటి చట్టానికి ఈ సంవత్సరం బడ్జెట్లో 30 వేల కోట్లు నిధులు తగ్గించి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు 2024 లో కార్మికులు కర్షకులు మధ్యతరగతి ప్రజలు మేధావులు వామపక్షాలు ప్రజాస్వామ్యవాదులు ఏకమై నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఐ నాయకులు కార్యకర్తలు మల్లేష్ మాసుం భాష దస్తగిరి మల్లికార్జున చిన్న అజేంద్ర వెంకటేశ్వర్లు రమేష్ సిద్ధన్న శేషాద్రి చిన్న నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక వివాహాలు

విశాలాంధ్ర-ఆదోనిటౌన్: మానవతావాదులైన బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిరావు పూలే, విశ్వజ్ఞాని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, విశ్వగురు శ్రీ బసవేశ్వర స్వామి జయంతుల సందర్భంగా డి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన సామూహిక వివాహాలు ఆదివారం ఘనంగా జరిగాయి. డి హెచ్ పి ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి టీ.వీరేష్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కే.నాగరాజు డిప్యూటీ కమిషనర్ కస్టమ్స్ అండ్ జీఎస్టీ తెలంగాణ, వై.ఎం. మోహన్ రాజ్ జాతీయ మానవ హక్కుల కార్యదర్శి, ఆదోని ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డి, డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మహేష్ పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కే. నాగరాజు బృందం

విప్లవ గేయాలను ఆలపించారు. ఈ వివాహాల కార్యక్రమాన్ని ఆదోని ఎమ్మెల్యే వై. సాయి ప్రసాద్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే నేడు అన్ని వర్గాలవారు సమాన హక్కులు పొందుతున్నారన్నారు. దళితులు ఉన్నత చదువులు చదువుకొని అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఆకాంక్షించారు. హిందూ, క్రిస్టియన్ సంప్రదాయాల ప్రకారం వివాహాలు జరిగాయి. అనంతరం ఈ కార్యక్రమానికి సహకరించిన దళిత నాయకులందరికి శాలువా పూలమాలతో పాటు షీల్డ్ అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా సమితి సభ్యులు ఏ.విజయ్ నియోజకవర్గ కార్యదర్శి ఎస్.కుమార్ స్వామి పట్టణ అధ్యక్షులు టి.వంశీ ఉపాధ్యక్షులు ఎం. రమేష్, ఏ.మణి, నాయకులు ఎం.గిరి మల్లప్ప, ఎస్. నాగరాజు, ఆవుల సురేష్ ఎన్.కే. సోమశేఖర్, వైటీ దేవేంద్ర, ఉదయ్, మోజేష్, టి. గోపి కే.సన్నీ, ఏ. పులి రాజు, ఆటో యూనియన్ నాయకులు చంద్ర, ప్రేమ్, ఉలిగేష్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోనే బీసీలకు పెద్దపీట

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఆనాడు కాంగ్రెస్ పార్టీ హయాంలో బీసీలు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ అగ్రవర్ణాలు, పెత్తందారులు,పెట్టుబడిదారుల కరసనల్లో బానిస తత్వ జీవితాన్ని గడుపుతుంటే దివంగత నేత ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి బీసీలకు అత్యంతగా ప్రాధాన్యత కలిగించిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కిందని టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ఆదివారం కడితోట గ్రామం నుంచి యువగలం పాదయాత్ర ప్రారంభించి గనేకల్లు,పాడేగల్లు జాలి బెంచి,కుప్పగల్లు,బల్లేకళు) ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. పాడేగల్లు గ్రామంలో ప్రభుత్వ చెరువు ఆక్రమణకు గురైందని, అధికార పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు స్వాధీనం చేసుకుని తాగు,సాగు నీరు అందే విధంగా చర్యలు చేపడతామని ఇచ్చిన హామీని విస్మరించారని లోకేష్ దృష్టికి గ్రామ చెరువు సాధన సమితి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు తీసుకువెళ్లారు. ఆక్రములకు గురైన చెరువుల సందర్శించాలని లోకేష్ ను కోరగా ఒక్క గ్రామానికి చెందిన చెరువు కాబట్టి మన ప్రభుత్వం రాగానే పరిష్కరించి గ్రామానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. మధ్యాహ్నం కుప్పగల్లు గ్రామంలో బీసీలతో సమావేశం ఏర్పాటు చేశారు. టిడిపి ప్రభుత్వంలో

స్థానిక ఎన్నికల్లో బీసీలకు 33% రిజర్వేషన్ కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కిందని చెప్పుకొచ్చారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీలలో ఓటు బ్యాంకు గాను పలు అవసరాల కొద్ది వాడుకునేందుకే పూనుకున్నారని వ్యాఖ్యానించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీసీలు కంకణం కట్టుకొని ఏకతాటితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించి తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాదయాత్ర కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి మీనాక్షి నాయుడు, నియోజకవర్గ మాజీ ఇంచార్జి గుడిసె కృష్ణమ్మ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ భాస్కర్ రెడ్డి, మాన్వి దేవేంద్రప్ప నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మా పొలానికి రాస్తా చూపించి న్యాయం చేయాలి

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : శకునాల రైతులు ధర్మారెడ్డి ,శివారెడ్డి, పద్మావతమ్మ, సుజాతమ్మ ,కుటుంబ సభ్యులు ఓర్వకల్లు ఎమ్మార్వో కార్యాలయం వద్ద దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శకునాల పొలిమేర సర్వేనెంబర్ 417 ,415 లో 17.80 ఎకరాల భూమి మా కుటుంబానికి ఉంది .ఈ భూమి పట్టా భూమి ఈ భూమిలోకి పోవడానికి రికార్డు ప్రకారం రాస్తా ఉంది. అయినప్పటికీ అదే సర్వే నంబర్లలో శివపురం ,పెద్ద పుల్లయ్య, శివపురం ,చంద్రశేఖర్ ,రేమట రాజు లు మా ముందు ఉన్నటువంటి రైతులు మా పొలంలోకి రాస్తా ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .గత సంవత్సరం కాలంగా అనేకసార్లు మండల రెవెన్యూ అధికారుల చుట్టూ ఆర్డీవో కార్యాలయం చుట్టూ కలెక్టర్ కార్యాలయం చుట్టూ అనేకసార్లు తిరిగినా రాజకీయ కక్షతో వలుకుబడితోఎమ్మెల్యే అనుచరులు రస్తాలో పోనివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. మండల తాసిల్దార్ ఇదిగో అదిగో అంటూ నెలల తరబడి కాలయాపన చేస్తూ సమస్య పరిష్కారం

చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైన మండల తహసిల్దార్ స్పందించి తగిన చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం చేయకపోతే మాకు ఆత్మహత్యలే శరణ్యమని వాపోయారు. ఈ సందర్భంగా శకునాల రైతుల దీక్షలకు ప్రజా సంఘాలు మద్దతు తెలియజేశాయి .ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి పి సుధాకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న, సిఐటియు మండల అధ్యక్షులు జి శ్రీధర్, రైతు సంఘం మండల కార్యదర్శి బి చంద్రబాబు నాయుడు కూలి సంఘం నాయకులు లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ దేశానికి రైతే రాజు రైతే వెన్నెముక అంటూ గొప్పలు చెప్పుకునే పెద్ద మనుషులు ఈ విధంగా రైతులను రస్తాలో పోనివ్వకుండా రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మండలంలో ప్రతినిత్యం వందలాది మంది రైతులు రైతుల భూముల సమస్య పైన ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా ఆయా గ్రామాల్లో ఉన్న అధికార పార్టీ నాయకుడు చెబితేనే మండల రెవెన్యూ అధికారులు పనులు చేస్తున్నారు .తప్ప స్వచ్ఛందంగా రైతులకు న్యాయం చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు రాజకీయాలకు తలొగ్గకుండా రైతులకు న్యాయం చేయాలని శకునాల రైతులు ధర్మారెడ్డి ,శివారెడ్డి ,పొలాలకు రస్తా ఇచ్చేలాగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చాంద్ బాషా ,మహిళా సంఘం నాయకులు మల్లమ్మ ,రమాదేవి ,కెవిపిఎస్ మండల అధ్యక్షులు మద్దిలేటి, రైతులు శివ, రాముడు, చంద్ర ,మదన్ ,కాశమ్మ లు పాల్గొన్నారు.

ఉచిత రక్తదాన శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక మండల ప్రాథమిక పాఠశాలలో (మెయిన్) ఆదివారం యూత్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఉచిత రక్తదాన శిబిరానికి యువత నుంచి విశేష స్పందన లభించింది. పెద్దకడబూరు గ్రామానికి చెందిన వీరేష్, పార్వతి దంపతులకు లలిత అనే కూతురు ఉంది. అయితే లలిత చిన్నతనం నుండి తలసేమియా వ్యాధితో బాధపడుతుంది. ఈ చిన్నారికి నెలకోసారి రక్తం ఎక్కించాల్సి ఉంది. పేద కుటుంబానికి చెందిన వీరేష్ ఈ విషయాన్ని పెద్దకడబూరులోని యూత్ కు చెప్పారు. స్పందించిన యువత కర్నూలు అక్షయ బ్లడ్ బ్యాంక్ ను రప్పించి లలిత కోసం ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. లలితకు కావాల్సిన బ్లడ్ ను సమకూర్చాలని యూత్ సభ్యులు అక్షయ బ్లడ్ బ్యాంక్ యాజమాన్యానికి చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వీఆర్వో రామలింగారెడ్డి, టీడీపీ నాయకులు మల్లికార్జున, మీ సేవ ఆంజనేయులు, హనుమన్న, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మఠానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని మార్లమడుగులో ఉన్న వీర బ్రహ్మంగారి మఠానికి ఎల్లార్తి ప్రజాసేవకుడు మల్లికార్జున సోదరుడు లక్ష్మి కాంత్ ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. మఠం అభివృద్ధి పనులకు డబ్బు ఖర్చు చేయాలని అన్నారు. వీర బ్రహ్మయ్య మఠానికి ఆర్థిక సహాయం చేసినందుకు భక్తులు మల్లికార్జున కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో షేక్షావలి భీమ్లింగ వీరేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : ప్రైవేటు పాఠశాలల గుర్తింపును మూడేళ్ల నుంచి 8 ఏళ్లకు పెంచినందుకు నియోజకవర్గ అపుస్మ సభ్యులు మరియు పెద్దకడబూరు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం, విశ్వనాథ్ రెడ్డి గోవిందరెడ్డి , శేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంవీ రామచంద్రారెడ్డిలకు విన్నవించారని వారు పేర్కొన్నారు. ఆ మేరకు ప్రభుత్వం జీఓ ఎంఎస్ నంబర్ 38ని జారీ చేసిందన్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల విన్నపానికి స్పందించి త్వరగా జీఓ జారీ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇందుకు మండలం ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం తరుపున ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.